


దుర్గా సప్త శ్లోకీ (అంబా స్తుతి)

- భావార్థముతో -

శ్రీరస్తు

శుభమస్తు

అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

Kiron Type Institute

శ్రీ దుర్గా సప్త శ్లోకీ (అంబా స్తుతి) - భావార్థముతో -

శివ ఉవాచ:

01. దేవీ త్వం భక్తసులభే సర్వకార్య విధాయిని।
కలౌ హి కార్యసిద్ధ్యర్థ ముపాయం బ్రూహి యత్నతః॥

శివుడు అడుగు చున్నాడు:

భక్త సులభురాలవై, వారి యొక్క అన్ని కార్యములను నెరవేర్చు ఓ దేవీ, ఈ కలి యుగములో అన్ని కార్యములు సిద్ధించుటకు ఏదేని ఉపాయమును తెలియ జేయుము.

దేవ్యువాచ:

02. శృణు దేవ ప్రక్ష్యామి కలౌ సర్వేష్ట సాధనం।
మయా తవైవ స్నేహేనాప్యంబాస్తుతిః ప్రకాశ్యతే।

దేవి పలుకుచున్నది:

ఓ మహాదేవా, కలి యుగములో అన్ని కోరికలను నెరవేర్చు నా చేత ప్రకటితమైన " అంబా స్తుతి " ప్రకాశమానమై ఉన్నది.

వినియోగం:

03. ఓం అస్య శ్రీ దుర్గా సప్త శ్లోకీ స్తోత్ర మంత్రస్య నారాయణ ఋషిః - అనుష్టుప్ ఛందః - శ్రీ మహాకాళీ మహాలక్ష్మీ మహా సరస్వత్యో దేవతాః - శ్రీ దుర్గా ప్రీత్యర్థం - సప్త శ్లోకీ దుర్గా పాఠే వినియోగః॥

నారాయణ ఋషిచే స్తుతించబడి - అనుష్టుప్ఛందస్సులో సాగే - ఈ దుర్గా సప్త శ్లోకీ స్తోత్రమును - మహా కాళీ, మహా లక్ష్మీ, మహా సరస్వతి స్వరూపమై - జగదంబ అయిన దుర్గా మాత ప్రీతి కొరకు పఠించవలెను.

01. ఓం జ్ఞానినామపి చేతాంసి దేవీ భగవతీ హి సా।
బలాదాకృష్య మోహాయ మహామాయా ప్రయచ్ఛతి॥

ఓ జగదంబా! నీకు నమస్సులు. మహా జ్ఞానులు యొక్క మనస్సులను కూడా నీ మాయచే ప్రాపంచిక విషయములవైపు త్రిప్ప గలవు.

02. దుర్గే స్మృతా హరసిభీతి మశేషజంతోః
స్వస్థైః స్మృతామతిమతీవ శుభాం దదాసి।
దారిద్ర్యదుఃఖ భయహారిణి కా త్వదన్యా
సర్వోపకార కరణాయ సదార్ద్ర చిత్తా॥

ఓ దుర్గా మాతా! నిన్ను భక్తి పూర్వకముగా ఎవరు స్మరింతురో వారియొక్క అన్ని భయములను నీవు తత్ క్షణమే తొలగించెదవు. హృదయ పూర్వకముగా నిన్ను స్మరించిన వాడు అన్ని శుభములను పొందెదరు. బీదరికము, భయము, దుఃఖములను తొలగించు టకు నీకు తప్ప ఎవరికి శక్తి కలదు. నీ మనసు ఎప్పుడు భక్తుల సంక్షేమము నందే నిలచి యుండును.

03. సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థసాధికే।
శరణ్యే త్ర్యంబకే గౌరీ నారాయణీ నమోఽస్తుతే॥

మంగళములకే మంగళకరురాలవైన ఓ దుర్గా మాతా! ధర్మ, అర్థ, కామ, మోక్షములను ప్రసాదించి శరణునిచ్చు మూడు నేత్రములు కలిగిన ఓ తల్లీ! నారాయణీ! నీకు నమస్సులు.

04. శరణాగతదీనార్త పరిత్రాణ పరాయణే।
సర్వస్యార్తిహరే దేవి నారాయణి నమోఽస్తుతే॥

నష్టాలలో కూరుకుపోయి, అణగదొక్కబడి నిన్ను శరణు జొచ్చిన వారికి, వారి అన్ని బాధలను తొలగించే దుర్గా దేవికి ప్రణామములు.

05. సర్వస్వరూపే సర్వేశే సర్వశక్తి సమన్వితే।
భయేభ్యస్త్రాహి నో దేవి దుర్గా దేవి నమోఽస్తుతే॥

అన్ని రూపములు, అన్ని దేవతా మూర్తులు నీవై, దివ్య శక్తులు కలిగి ఉన్న ఓ దుర్గా మాతా! మమ్ములను అన్ని భయములనుండి, ఆపదలనుండి కాపాడవలసినదిగా ప్రార్థిస్తున్నాము.

06. రోగానశేషానపహంసి తుష్టారుష్టా
తు కామాన్ సకలా నభీష్టాన్।
త్వామాశ్రితానాం న విపన్నరాణాం
త్వామాశ్రితాహ్య శ్రయతాం ప్రయాంతి॥

మా ప్రార్థనలతో నీవు సంతుష్టురాలవైతివేని, నీవు మా లోని అన్ని రోగములను కూకటి వేళ్ళతో సహా పెకలించి వేయుదువు. మాలోని అన్ని ఆశలను కోరికలను తొలగించి వేయుదువు. నిన్ను నమ్మినవారు రిక్త హస్తాలతో ఉండరు. దురదృష్టములు వారిని దరిచేరవు.

07. సర్వబాధా ప్రశమనం త్రైలోక్యస్యా ఖిలేశ్వరి।
ఏవమేవ త్వయా కార్య మస్మద్వైరి వినాశనమ్॥

త్రైలోక్య ఆధిక్యము కలిగిన ఓ జగదీశ్వరీ! నీవు సంతుష్టురాలవైతివేని, మా అన్ని బాధలను తొలగింపచేసి మమ్ములను కాపాడెదవు. నీ దయ మాలో దాగి ఉన్న అందరు శత్రువులను సంహరించగలదు.

॥ ఇతి శ్రీ దుర్గా సప్త శ్లోకీ సంపూర్ణమ్ ॥

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్



Kiron Type Institute